విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,


అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం
శ్రీ సత్యసాయి
5
ఆదివారం 4 జనవరి 2025



# మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టును పరిశీలించిన రాష్ట్ర ఆర్థిక మంత్రి

- జయపురం లో పేస్ -3 మైక్రో ఇరిగేషన్ పంప్ హౌస్ పర్యవేక్షణలో మంత్రి
- మంత్రికి ఘన స్వాగతం పలికిన సర్పంచ్ వడ్డే రమాదేవి
- 2017 లోనే 842.02 కోట్ల ప్రభుత్వ నిధులు మంజూరు
- అర్ధాంతరంగా ఆగిపోయిన మైక్రో ఇరిగేషన్ పంప్ హౌస్ పరిశీలన




ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని పీఏబీఆర్ డ్యామ్, జీడిపల్లి హంద్రీనీవా రిజర్వాయర్ నుండి 2017 లో సామూహిక లిఫ్ట్ డ్రిప్ ఇరిగేషన్ పథకం ద్వారా రైతులకు బిందు సేద్యం ద్వారా నీటిని అందించే లక్ష్యంగా జయపురం, కొర్రకోడు గ్రామాల మధ్య న 2017 లో నిర్మించినటువంటి పనులు, ఆగిపోవడంతో పంప్ హౌస్, పైప్లైన్ పనులను శనివారం రోజున రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు. పంప్ హౌస్ పరిశీలనలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు స్థానిక సర్పంచ్ వడ్డే రమాదేవి శాలువా కప్పి పూలహారాలతో స్వాగతం పలకగా తెదేపా మండల కన్వీనర్ మురళి స్థానిక జయపురం తెదేపా నాయకులు మాజీ డీలర్ కూడేరు కేజీబీవీ స్కూల్ కమిటీ చైర్మన్ పరందామా, తెదేప నాయకులు వీరాంజనేయులు (పూలమాలతో) గజమాలతో అభినందించారు. సామూహిక డ్రిప్ ఇరిగేషన్ పంప్ హౌస్ పరిశీలనలో మంత్రి వెంట తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు, జిల్లా స్థాయి మరియు నియోజకవర్గ స్థాయి అధికారులు, మండల స్థాయి ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు. పంప్ హౌస్ పరిశీలన అనంతరం రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ మాట్లాడుతూ నాడు రైతుల కోసం తెదేపా ప్రభుత్వ హయాంలో సామూహిక లిఫ్ట్ డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని తేవడం జరిగింది అని అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు అండగా నిలబడేందుకు ఎంతో కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలోని ఉరవకొండ, కూడేరు, బెలుగుప్ప మండలాలలోనే గ్రామాలకు దాదాపు 20,000 హెక్టార్లకు రైతులకు సాగునీటి వినియోగంలోకి తీసుకురావడానికి సామూహిక డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని (మైక్రో ఇరిగేషన్ ) (సి ఎల్ డి ఐ) 2017 లో నాడు తెదేపా ప్రభుత్వం హయాంలో దాదాపు 842.02 ప్రభుత్వ ప్రభుత్వ నిధులను వెచ్చించి ఇరిగేషన్ పథకాన్ని ప్రారంభించామని. అందులో భాగంగా సామూహిక లిఫ్ట్ డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని నాలుగు భాగాలుగా విభజించి ఫేస్-1 క్రింద దాదాపు 5193 హెక్టార్లకు పీఏబీఆర్ డ్యాం నుండి నీటిని రైతులకు బిందు సేద్యం ద్వారా నీటిని వినియోగించడానికి ఉరవకొండ మండలంలోని 8 గ్రామాలకు లత్తవరం, షేక్షానపల్లి , మోపిడి, పెద్ద ముస్టూరు, చిన్నముస్టూరు, కోనాపురం, ఇంద్రావతి, పెన్నా అహోబిలం, గ్రామాలకు దాదాపు 214.40 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది.



అదేవిధంగా పేస్-2 క్రింద సీఎల్డీఐ పథకం ద్వారా ఆయకట్టు కింద ఉరవకొండ మండలంలోని 5 గ్రామాలకు కౌకుంట్ల, మైలారంపల్లి, వై.రాంపురం, బుదిగుమ్మ రామసాగరం గ్రామాలకు దాదాపు 5093 హెక్టార్లకు సరాసరి 233.80 కోట్ల ను కేటాయించడం జరిగింది. అదేవిధంగా పేస్- 3 లో ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలంలోని కొర్రకోడు, చోళసముద్రం, జయపురం ముద్దులాపురం గ్రామాలకు సామూహిక బిందు సేద్యం ద్వారా రైతు పంటలకు నీటిని అందించడానికి దాదాపు 4873.4 హెక్టార్లకు 220 కోట్ల రూపాయలతో 30 జోన్లుగా విభజించి ఒక్కో జోన్ కు 164.2 పెట్టాలకు నీటిని అందించడానికి సామూహిక డ్రిప్ పథకం ద్వారా మొత్తం 20,000 హెక్టాలకు రైతులకు నీటిని అందించడానికి నాడు తెలుగుదేశం ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అయితే 2019 మధ్యకాలంలో ఎలక్షన్ కోడ్ రావడంతో గత వైసిపి ప్రభుత్వం ఇరిగేషన్ పథకాన్ని వినియోగంలోకి తీసుకురాకుండా నిర్వీర్యం చేసిందని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ అన్నారు. అయితే సీఎల్డీఐ పథకం అర్ధాంతరంగా మధ్యలో ఆగిపోవడంతో ఆమిద్యాల , ఉదిరిపికొండ మండల పరిధిలోని స్టోరేజ్ పాయింట్ల వద్ద దాదాపు కోట్ల రూపాయల విలువచేసే బిందు సేద్య పరికరాలు తుప్పు పట్టి పోయాయిని వాటిని వినియోగంలోకి తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని స్టోరేజ్ పాయింట్ వద్ద దాదాపు 10 సంవత్సరాలు పాటు నిలువ ఉంచిన డ్రిప్ పరికరాల వాటి నాణ్యత ను పరిశీలించడానికి డ్రిప్ పరికరాల పరిశీలన కేంద్రానికి శాంపుల్స్ ను పంపడం జరిగిందని వాటి నివేదిక ప్రభుత్వానికి అందిన వెంటనే రైతులకు బిందు సేద్య పరికరాలను వినియోగం తీసుకువచ్చి రైతులకు పిఎబిఆర్ డ్యామ్ నుండి సామూహిక డ్రిప్ ద్వారా నీటిని అందించడం జరుగుతుందని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, అభిమానులు, పార్టీ అనుబంధ సంఘం నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు

## ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

- సామాజిక సమానత్వానికి అక్షర రూపం సావిత్రిబాయి పూలే - హరీష్ బాబు
- మహిళా సాధికారతకు ప్రేరణ సావిత్రిబాయి పూలే - హరీష్ బాబు
- సామాజిక న్యాయానికి ప్రతీక సావిత్రిబాయి పూలే - హరీష్ బాబు
- సమానత్వ సమాజానికి బాట వేసిన సావిత్రిబాయి పూలే - హరీష్ బాబు



ధర్మవరం, జనవరి 3 (అనంత ప్రభ)

సావిత్రిబాయి జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...., సావిత్రిబాయి పూలే గారు కేవలం భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు మాత్రమే కాదు ౦ భారత సమాజాన్ని చీకటి నుంచి వెలుగులోకి తీసుకొచ్చిన విద్యా విప్లవకారిణి. మహిళలకు, దళితులకు విద్య నిషేధంగా ఉన్న కాలంలో 1848లో పుణేలో బాలికల కోసం తొలి పాఠశాల ప్రారంభించి సమాజాన్ని మార్చిన మహనీయురాలు ఆమె అని పేర్కొన్నారు. ప్రతి రోజూ పాఠశాలకి వెళ్లే దారిలో అవమానాలు, దాడులు ఎదుర్కొన్నా వెనక్కి తగ్గకుండా విద్య అనే ఆయుధంతో సామాజిక అణచివేతపై పోరాడిన గొప్ప ధైర్యం ఆమెదని తెలిపారు. ఒక్క బాలిక చదువుకుంటే ఒక తరం మారుతుందన్న భావనతో మహిళల విద్యకు పునాది వేసిన తొలి వ్యక్తి సావిత్రిబాయి పూలే. విధవల పునర్వివాహానికి మద్దతుగా నిలబడి, బాల్యవివాహాలపై పోరాటం చేసి మహిళల హక్కుల కోసం జీవితాంతం పనిచేశారు అని హరీష్ బాబు అన్నారు. దళితుల పిల్లలకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేయడం, అంటరానితనం నిర్మూలన కోసం ఉద్యమించడం, దళితులకు బావులు, నీరు వాడుకునే హక్కు కోసం పోరాటం చేయడం ద్వారా సామాజిక సమానత్వానికి మార్గదర్శిగా నిలిచారని తెలిపారు. ప్లేగ్ వంటి ప్రాణాంతక వ్యాధి సమయంలోనూ ప్రాణాలను లెక్కచేయకుండా రోగులకు సేవ చేసి చివరికి స్వయంగా ఆ వ్యాధికి బలై ప్రాణాలు కోల్పోయిన త్యాగమూర్తి సావిత్రిబాయి పూలే గారని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే గారు మనందరికీ ఒక ఆదర్శం. విద్యే అసలైన విముక్తి అని ఆచరణలో చూపిన ఆమె బాటలో నడవడం మన బాధ్యత అని హరీష్ బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా మోర్చా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో సావిత్రిబాయి పూలే గారి జయంతి



అనంతపురం, జనవరి 3 (అనంత ప్రభ)

స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ భవనం నందు నిర్వహించిన జిల్లా పరిషత్ సాధారణ సర్వ సమావేశము మరియు సభ్య స్థాయి సంఘ సమావేశంనకు అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు అధ్యక్షత వహించి అజెండా మేరకు వివిధ శాఖల సమీక్షను నిర్వహించారు. కార్యక్రమంలో మొదటగా స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలోని సావిత్రిబాయి పూలే గారి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ, సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల కోసం, మహిళల సకల హక్కుల కోసం పోరాడిన ధీరవనిత, బాలికల విద్య కోసం వారి భర్తతో కలిసి ఉద్యమించిన తొలి తరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే గారని కొనియాడారు. అనంతరం ప్రధాన సమావేశ భవనం నందు వైద్య మరియు ఆరోగ్య శాఖపై సమీక్ష చేశారు సర్వజన ఆసుపత్రిలో మౌళిక సదుపాయాల సరిగా లేవని మరియు ఆయా శాఖలకు సంభందించి ఉన్న సమస్యలను గౌరవ గ్రాజ సభ్యులు సభ దృష్టికి తీసుకురాగా,అధ్యక్షులు సంభందిత అధికారులకు తక్షణమే ఆ సమస్యలపై చర్యతీసుకోవలసినదిగా ఆదేశించారు. ఈ సర్వ సభ్య సమావేశానికి శాసన మండలి సభ్యులు శ్రీ వై.శివరామిరెడ్డి గారు, హిందూపురం పార్లమెంట్ సభ్యులు , అనంతపురము జిల్లా కలెక్టరు శ్రీ ఓ.ఆనంద్ గారు మరియు సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్, జడ్పీ ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీ జి.శివశంకర్ గారు, ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీ జి.వెంకటసుబ్బయ్య గారు, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు.

## శింగనమల క్లాస్ లో శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల వారి ఇరువురి జ్ఞాపకార్థంగా అన్నదాన కార్యక్రమం



శింగనమల, జనవరి 3 (అనంత ప్రభ)

ఇంటి దేవుడైన వంటి శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ జ్ఞాపకార్థం 27, ఈ శనివారం అన్నదానానికి చిన్న మట్లగుంది గ్రామానికి చెందిన రామ్ శేఖర్ ఆచారి 25 కేజీల బియ్యం ఐదు కేజీల బెల్లం అందించడం జరిగింది అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులు స్వామి వారి సన్నిధిలో ఈ ముఖ్య అతిథులు సింగనమల ఎంపీడీవో భాస్కర్ రాయల్ పాల్గొని , చిన్నమట్ల ఉంది గ్రామానికి చెందిన రామ్ శేఖర్ ఆచారి,అన్నదానికి సహకరించిన 25 కేజీల బియ్యం 5 కేజీల బెల్లం ఇచ్చినందుకు రామ్ శేఖర్ ఎంపీడీవో స్వామి వారి చిత్రపటాన్ని అందించి సత్కరించారు, అనంతరం అన్నదాన కార్యక్రమం పాల్గొన్నారు ఎంపీడీవో మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులందరికీ స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు, రామ్ చరణ్ యాదవ్ మాట్లాడుతూ ఈ ,కార్యక్రమానికి సహకరించిన భక్తులందరికీ వారికి కుటుంబ సభ్యులందరికీ స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు స్వామివారి భక్తులు శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల స్వామివారి ఇరువురి జ్ఞాపకార్థంగా ఈ కార్యక్రమానికి 27రాలు. స్వామివారి భక్తుడు అన్నదనానికి, గోవిందరాయునిపేట ఏ కుల కూరగాయలు మండి ఆది నర్సింహులు టమోటా బాక్స్ కూరగాయలు, అందిస్తున్నారు అందిస్తున్నారు అలాగే 27 వారాలకు అన్నదానానికి వంట చేస్తున్న సింగనమల గ్రామానికి చెందిన కాయల ప్రకాష్ , పెద్దన్న, వారికి స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నాం కార్యక్రమంలో సింగనమల మండలం అనేక గ్రామ ప్రజలు మండల ప్రజలు జిల్లా ప్రజలు రాష్ట్ర ప్రజలు అనేక రాష్ట్ర ప్రజలు భక్తులందరూ స్వామివారిని భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు రామ్ చరణ్ యాదవ్, రోటరీ పురం , నాగరాజు, సత్యాలు, రిటైర్ ఆర్మీ జవాన్, జిలాన్, తాడపత్రి పద్మశాలి సుధాకర, చిన్న జిల్లాల పురం చిన్న జలాల్పురం పెద్దన్న నిదనాడు నాగిరెడ్డి పూజారి నారాయణస్వామి, నల్లప్ప, పెద్దమ్మట్లగుంది శేషు, మోహన, రుషింగమయ్య, చిన్న జలాలపురం సుధాకర్, జాఫర, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ధర్మవరంలో క్రికెట్ అకాడమీని ఘనంగా ప్రారంభించిన హరీష్ బాబు



ధర్మవరం, జనవరి 3 (అనంత ప్రభ)

ధర్మవరం పట్టణంలో క్రీడా రంగ అభివృద్ధికి మరో ముందడుగుగా ఏర్పాటు చేసిన ధర్మవరం క్రికెట్ అకాడమీని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు శనివారం ఘనంగా ప్రారంభించారు. ధర్మవరం క్రికెట్ అకాడమీ వ్యవస్థాపకులు నరేష్ మరియు దినేష్ గార్ల ఆహ్వానం మేరకు మార్కెట్ యార్డ్ వెనుక వైపు ఏర్పాటు చేసిన ఈ అకాడమీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు క్రీడా ప్రముఖులు, కోచ్లు, యువ క్రీడాకారులు, తల్లిదండ్రులు మరియు పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ...., గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసి, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారుచేయడంలో ఇలాంటి అకాడమీలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ రంగం కూడా క్రీడా రంగంలో ముందుకు రావడం యువతకు గొప్ప అవకాశమని పేర్కొన్నారు. శారీరక ఆరోగ్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో క్రీడలు ప్రధాన పాత్ర పోషిస్తాయని చెప్పారు. అలాగే ధర్మవరం క్రికెట్ అకాడమీ ద్వారా స్థానిక యువతకు నాణ్యమైన శిక్షణ, ఆధునిక సౌకర్యాలు అందించడం ద్వారా రాష్ట్రం నుంచి జాతీయ స్థాయికి క్రీడాకారులు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ అకాడమీ స్థాపనకు కృషి చేసిన నరేష్, దినేష్లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ సయ్యద్ షబ్బుద్దీన్ గారు మరియు భీమలింగ రెడ్డి, బీజేపీ నాయకులు పోతుకుంట రాజు, సోమ్లా నాయక్, పలువురు క్రీడా ప్రముఖులు, పార్టీ కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు

## యాడికిలో శ్రీ పెద్దమ్మ తల్లికి పుష్య పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు



యాడికి, జనవరి 3 (అనంత ప్రభ )
యాడికి మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో పుష్య పౌర్ణమిని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజాముననే ఆలయాన్ని అరటి పట్టలు, మామిడి తోరణాలతో సుందరంగా అలంకరించి సుప్రభాత సేవతో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం పంచామృతాభిషేకం, నూతన వస్త్రాల సమర్పణ, కుంకుమార్చనలు, సహస్ర దీపాలంకరణ, లలితా సహస్రనామావళి, పారాయణం, భక్తి పాటలతో భజన కార్యక్రమం, ఖడ్గమాల పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు అంబలి, తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలను శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు

## యాడికిలో శ్రీ చౌడేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు



యాడికి, జనవరి 3 (అనంత ప్రభ) యాడికి మండల కేంద్రంలోని సంత మార్కెట్ వీధిలో ఉన్న శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో పుష్య పౌర్ణమిని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ మరియు భక్తుల ఆధ్వర్యంలో శ్రీ చౌడేశ్వరి మాతకు అభిషేకాది పూజలు, కుంకుమార్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ చేశారు

## యాడికి ఆదర్శ పాఠశాల కళాశాలలో మ్యాథ్స్ పీజీటీ పోస్ట్ కు ఇంటర్వ్యూలు

యాడికి, జనవరి 3 (అనంత ప్రభ ) యాడికి మండలంలోని ఆదర్శ పాఠశాల కళాశాలలో మ్యాథ్స్ పీజీటీ పోస్టు ఖాళీగా ఉన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. ఉష ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఖాళీని గెస్ట్ ఫ్యాకల్టీ విధానంలో ఇంటర్వ్యూ ద్వారా భర్తీ చేసుకునేందుకు ప్రభుత్వ అనుమతి లభించిందని ఆమె వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఎంఎస్సీ, బీఈడీ అర్హతలు కలిగిన అభ్యర్థులకు ఈ నెల 5వ తేదీ సోమవారం కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కావున అర్హత గల అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో ఈనెల 5వ తేదీన హాజరుకావాలని ప్రిన్సిపాల్ తెలిపారు

## ప్రాణాంతక వ్యాధులను సకాలంలో గుర్తించండి




అనంతపురం, జనవరి 3 (అనంత ప్రభ) పశువుల్లో సంక్రమించే ఆంత్రాక్స్, లంబీస్కిన్, బర్డ్‌ఫ్లూ, స్వైన్‌ఫ్లూ, రేబీస్ లాంటి ప్రాణాంతక వ్యాధులతో పాటు అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు, ఇతరత్రా వ్యాధులు ప్రబలకుండా ప్రాథమిక స్థాయిలో గుర్తించేలా ప్రయోగశాలల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధకశాఖ జేడీ డాక్టర్ జి.ప్రేమ్‌చంద్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక సాయినగర్‌లో ఉన్న పశువ్యాధి నిర్ధారణ కేంద్రం (అనియల్ డిసీసెస్ డయోగ్నస్టిక్ ల్యాబ్‌ఉఏడీడీఎల్)లో ఏడీ డాక్టర్ జి.రవిబాబు, వీఏఎస్ డాక్టర్ శ్రుతితో కలిసి ఉమ్మడి జిల్లా పరిధిలోని నియోజక వర్గ స్థాయి వెటర్నరీ ల్యాబ్ సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. పశువులు, జీవాలు, కోళ్లు, ఇతర మూగజీవాలకు వ్యాపించే వివిధ రకాల వ్యాధులు, వాటి నిర్ధారణకు సేకరించే రక్తం, పేడ, అవయవ నమూనాలు, వాటిని పరీక్షించే విధానం, వ్యాధిని ప్రాథమికంగా నిర్ధారించడం, తీసుకోవాల్సిన నివారణ చర్యలను వివరించారు. రక్తపరీక్షలు, బయోకెమికల్ పరీక్షలు, పాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఆంత్రాక్స్ లాంటి బ్యాక్టీరియల్ ప్రాణాంతక, ప్రమాదకర వ్యాధులు, వైరల్ పరీక్షలపై ఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. పశువులు, జీవాల్లో మరణాలు సంభవించకుండా రైతులు నష్టపోకుండా పకడ్బందీగా పనిచేయాలని ఆదేశించారు. ప్రయోగశాలలో వ్యాధి నిర్ధారణ పరీక్షలకు సంబంధించి పరికరాలు అందజేశారు. ఇంకా అవసరమైన సామగ్రికి సంబంధించి ప్రతిపాదనలు పంపాలని ఏడీకి సూచించారు

## ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలి



ఆదోని, జనవరి 3 (అనంత ప్రభ)
49 వ రోజు (శ్రీ భారతి తీర్థ ఉద్యానవనం) కమిటీ సభ్యులు తిరుమల నగర్ ఆదోని, ఆదోని జిల్లా సాధన కోసం నిరసనలో జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో ప్రత్యేక జిల్లాల ప్రకటించాలి డిమాండ్ చేస్తూ ఆదోని సాధన డిమాండ్ నిరసన పోరాటం ఆగదని జేఏసీ వెనుక అడుగు వేయదు సుమారు 49 రోజులకు జరుగుతున్న జిల్లా సాధన ఉద్యమంలో భాగంగా ఈ నిరసన కార్యక్రమంలో శ్రీ భారతి తీర్థ ఉద్యానవనం పార్క్ కమిటీ సభ్యులు తిరుమల్ నగర్ ఆదోని నాయకులు మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతమైన ఆదోనీ ని జిల్లాగా ఏర్పడితేనే సామాగ్రా అభివృద్ధి లేకపోతే కర్నూలు వెళ్లడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పత్తికొండ,ఆలూరు, మంత్రాలయం, ఎమ్మిగనూరు, వంటి నియోజకవర్గం ప్రజలు మద్దతు ద్వారా ప్రభుత్వం స్పష్టం మైన హామీ ఇచ్చేంతవరకు తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు పార్క్ కమిటీ సభ్యులు తిరుమల్ నగర్ శివప్రసాద్, శివుడు, జమ్మలింగయ్య, జయరాముడు, బిక్కప్ప, హనుమంతరావు, రఘురాం, మారుతి ప్రసాద్, మల్లికార్జున ఆచారి, యడవల్లి మంజునాథ్, కామాత వెంకటేష్, చారోబి రావు, ఆధ్వర్యంలో జరిగింది...

## మండల పరిధిలోని గ్రామాలలో వి.బి.జి.రామ్.జి ప్రత్యేక గ్రామసభ ఎం జి ఎన్ ఆర్ జి ఎస్ పేరుకు బదులు వి బి జి రామ్ గా పేరు మార్పు




కూడేరు, జనవరి 3 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని ప్రతి గ్రామ పంచాయతీలలో 5 తేదీ నుండి గ్రామసభలు నిర్వహించినట్లు ఏపీవో పోలేరయ్య తెలియజేశారు. విక్షిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజు గార్ అండ్ అజీవీక మిషన్ ఎంజిఎన్ఆర్ఇఎస్ పథకాన్ని భర్తీ చేయడానికి భారత్ విక్షత్ 2047 క్రింద గ్రామీణ ఉద్యోగులను విస్తృతి అభివృద్ధి లక్ష్యాలతో అనుసంధించడం లక్ష్యంగా పెట్టుకుందని కేవలం వేతనా హామీలకు మించి జీవనపాది మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రతి గ్రామపంచాయతీలో జనవరి 5వ తేదీన ప్రత్యేక గ్రామసభలలో వి బి జి రామ్ కొత్త చట్టంలోని అంశాలను వివరించేందుకు ప్రత్యేక గ్రామ పంచాయతీలలో గ్రామ సభలో నిర్వహిస్తారని ఏపీఓ పోలేరయ్య తెలియజేశారు. వికసిత్ భారత్ జి రామ్ గ్రామపంచాయతీలో 125 రోజులు గ్రామీణ ఉపాధి హామీకి మెరుగైన సేవను అందించినట్లు వారు తెలియజేశారు. గ్రామసభ షెడ్యూల్: అరవకూరు 5-1-2026 ఉదయం 11 గంటలకు, చోళసముద్రం, గోటుకూరు ఉదయం 10 గంటలకు, ఇప్పేరు మధ్యాహ్నం 12:15 నిమిషాలకు, జల్లిపల్లి మధ్యాహ్నం 3:30 నిమిషాలకు, కలగళ్ల మధ్యాహ్నం 12:30 నిమిషాలకు, కమ్మూరు ఉదయం 9:00 గంటలకు, కొర్రకోడు మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు, కూడేరు మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు, మరుట్ల మధ్యాహ్నం 2 గంటలకు, ముద్దలాపురం ఉదయం 11 గంటలకు, పి. నారాయణపురం మధ్యాహ్నం 4:30 నిమిషాలకు, తిమ్మాపురం ఉదయం 11 గంటలకు, ఉదిరిపికొండ మధ్యాహ్నం 2:00 గంటలకు జరగనున్నట్లు ఏపీవో పోలేరయ్య తెలియజేశారు

## గుంటూరులో ఘనంగా ప్రారంభమైన 3వ ప్రపంచ తెలుగు మహాసభలు




యాడికి, జనవరి 3 (అనంత ప్రభ) గుంటూరులో నిర్వహిస్తున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభలు గజల్ శ్రీనివాస్ గారి అధ్యక్షతన శనివారం అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ మహాసభలలో భాగంగా ప్రాచీన చరిత్రకు సజీవ సాక్షాలుగా నిలిచిన పురాతన నాణేల ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు పురావస్తు నాణాల సేకరణకర్త, కానిస్టేబుల్ విష్ణు భగవాన్ తెలిపారు. తెలుగు నేలపై వివిధ కాలాల్లో రాజ్యపాలన కొనసాగించిన మౌర్యులు, శాతవాహనులు, ఇక్ష్వాకులు, హిరణ్యక రాజులు, విష్ణుకుండినులు, రెడ్డి రాజులు, పల్లవులు, తెలుగు చోళులు, విజయనగర సామ్రాజ్య ప్రభువులకు చెందిన నాణేలతో పాటు ఈస్ట్ ఇండియా కంపెనీ కాలానికి చెందినవి, విక్టోరియా మహారాణి, ఎడ్వర్డ్ 7వ చక్రవర్తి, జార్జ్ 5వ చక్రవర్తి, జార్జ్ 6వ చక్రవర్తి పాలన నాటి నాణేలు, అలాగే నిజాం పాలన కాలపు నాణేలును ప్రదర్శనలో ఉంచినట్లు తెలిపారు. అదేవిధంగా క్రీస్తు పూర్వం నాటి మహాజనపద కాలానికి చెందిన అస్మిక, పాంచాల, మగధ, వజ్జి, మల్ల, సూరసేన, అవంతి, గాంధర వంటి ప్రాంతాల పురాతన నాణేలును కూడా ప్రదర్శనలో ఉంచడం జరిగిందన్నారు. ఈ ప్రదర్శనను వేలాది మంది సందర్శకులు వీక్షించగా, నాణేల ద్వారా తెలుగు ప్రాంతాల చారిత్రక వైభవాన్ని, రాజ్యపాలనా పరిణామాలను తెలుసుకుంటూ వారు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని విష్ణు భగవాన్ తెలిపారు. ప్రపంచ తెలుగు మహాసభలు తెలుగు సంస్కృతి, చరిత్రల గొప్పతనాన్ని చాటిచెప్పే వేదికగా నిలుస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.

## బాల్య వివాహాల నియంత్రణ పై జిల్లా ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం




అనంత, జనవరి 3 (అనంత ప్రభ) జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, అనంతపురం జిల్లా కోర్టు నందు బాల్య వివాహాల లేని అనంత జిల్లాగా నిర్మించుకోవాలనే లక్ష్యంతో జిల్లా ఉన్నతాధికారులతో శనివారం రోజున జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ. భీమారావు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి ఎన్. రాజశేఖర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.బాల్య వివాహాలు మరియు కౌమార సాధకరత అంతం " 03-1-2026" జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ న్యూఢిల్లీ వారి ఆదేశాల మేరకు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి సూచనల మేరకు అనంతపురం జిల్లా ప్రధాన న్యాయమూర్తి అయిన ఈ.భీమారావు ఆదేశాల మేరకు ఈరోజు ఎలిమినేటింగ్ చైల్డ్ మ్యారేజెస్ , 2025 లో భాగంగా 100 రోజుల ప్లాన్ ఆఫ్ యాక్షన్ అనగా 17-12-2025 నుండి 27-03-2026 వరకు సంబంధించి అనంతపురం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి న్.రాజశేఖర్ శనివారం న్యాయ సేవ సదన్, జిల్లా కోర్ట్ ఆవరణంలో ఉమ్మడి జిల్లాల ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో బాల్య వివాహాల నిర్మూలన గురుంచి తీసుకున్న చర్యల గురుంచి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. . ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది న్.హరికృష్ణ, ఉమ్మడి జిల్లాల అధికారులు, లీగల్ ఎయిడ్ డిఫెన్సు కౌన్సెల్ న్యాయ వాదులు మహేష్ మరియు అనుష పాల్గొన్నారు

## హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్ట్... 14 రోజుల రిమాండ్



అనంతపురం, జనవరి 3 (అనంత ప్రభ) తీసుకున్న అప్పు తిరిగి చెల్లించకపోగా అప్పు ఇచ్చిన వ్యక్తిపై హత్యాయత్నం చేసిన ఘటనలో నిందితుడు పవన్ కుమార్ ను అరెస్టు చేశామని నాల్గవ పట్టణ సి.ఐ జగదీష్ తెలిపారు. అనంతపురం నగరానికి చెందిన సంగ్ కళ్యాణ్ చక్రవర్తితో సుమారు రెండున్నర సంవత్సరాల క్రితం పవన్ కుమార్ కు పరిచయం ఏర్పడింది. ఈ చనువుతో కళ్యాణ్ చక్రవర్తి దగ్గర రూ. 2 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. అప్పు విషయంగా పలు మార్లు అడిగినప్పటికీ డబ్బు ఇవ్వకపోగా... సంగ్ కళ్యాణ చక్రవర్తిని హతమారిస్తే అప్పు లేకుండా పోతుందని హత్యకు పథకం పన్నుకున్నాడు. కళ్యాణ చక్రవర్తిని చంపాలని నిర్ణయించాడు. గత సంవత్సరం డిసెంబర్ 27న కళ్యాణ్ చక్రవర్తి మరియు అతని స్నేహితుడు రాజారెడ్డి ఇద్దరిని అయ్యప్ప స్వామి గుడి, అనంతపురం టౌన్ 80 ఫీట్ రోడ్ వద్దకి పిలిచాడు. అక్కడ పవన్ కుమార్ స్టిక్కర్ కట్టర్ బ్లేడ్‌ను ఉపయోగించి కళ్యాణ్ చక్రవర్తి గొంతును కోసాడు. రాజారెడ్డిని కూడా బెదిరించి, "నువ్వు అడ్డు వస్తే నిన్ను కూడా ఇదే విధంగా చేస్తాను" అని తెలిపారు. కల్యాణ్ చక్రవర్తి ఈ ఘటనను అనంతపురం ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్లో వివరించారు. తక్షణమే ఇన్స్పెక్టర్ జగదీష్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ నేతృత్వంలోని పోలీసులు కేసును సీరియస్‌గా తీసుకున్నారు. వారి సిబ్బంది సహాయంతో, నిందితుడు తన ఇంటి వద్ద అరెస్ట్ చేశారు. అతని నుండి కేసులో ఉపయోగించిన కట్టర్ బ్లేడ్ మరియు మోటార్ సైకిల్ స్వాధీనం చేశారు.నిందితుడు పవన్ కుమార్ను కోర్టులో హాజరుచేసి, కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది

## మొదటి రోడ్డు శివాలయం పునర్నిర్మాణానికి భారీగా విరాళాలు




అనంతపురం, జనవరి 3 (అనంత ప్రభ) అనంతపురం నగరంలోని మొదటి రోడ్ లో ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండరామస్వామి ఆలయ పునర్నిర్మాణానికి పెద్ద ఎత్తున విరాళాలు వస్తున్నాయి. శనివారం సాయంత్రం ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా పలువురు దాతలు విరాళాలు అందజేశారు. శివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ఆలయ ఛైర్మెన్ నరేంద్ర చౌదరి 10 లక్షలు, లక్ష్మీరెడ్డి మరియు శ్రీనివాస్ చౌదరిలు 6లక్షలు, మాధవీలత 2లక్షలు, శివరాం ప్రసాద్ 2లక్షలు, చిరంజీవి రెడ్డి , చరిత, మల్కారి రామచంద్రారావు కుమారులు రూ.10,1116, బల్లా పల్లవి, ఆదిశేషయ్య రూ.10116, చంద్రమౌళి ఒక లక్ష రూపాయలతో పాటు మరికొందరు దాతలు విరాళాలు అందజేశారు. దీంతో విరాళ మొత్తం 2677905 రూపాయలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ శివాలయం పునర్నిర్మాణానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. 102 ఏళ్ల చరిత్ర ఉన్న శివాలయం పునర్నిర్మాణం కోసం 8 నెలల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు వెళ్లామన్నారు. ఆయన వెంటనే స్పందించి దేవాదాయ శాఖకు సంప్రదించాలని సూచించారన్నారు. అక్కడ మంత్రి ఆనం నారా రామనారాయణరెడ్డి ఆలయ చరిత్ర తెలుసుకొని 80 శాతం నిధులు మంజూరు చేశారన్నారు. మిగిలిన 20 శాతం నిధులకు దాతలు సహకరించాల్సి ఉందన్నారు. ఇప్పటికే పెద్ద ఎత్తున విరాళాలు వస్తున్నాయని నగరంలో భక్తులు తమ శక్తి కొద్దీ విరాళాలు ఇవ్వాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. నగరంలో పురాతన ఆలయాల పునర్నిర్మాణం చేపట్టే విధంగా భవిష్యత్తులో పనిచేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు కూడా విరాళాల కోసం బాగా పనిచేస్తున్నారన్నారు. వచ్చే మాఘ మాసానికి పనులు ప్రారంభిస్తామని దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు

## అనంత పాలధార' పోస్టర్ల విడుదల



అనంతపురం, జనవరి 3 (అనంత ప్రభ) ఈ నెల 7వ తేదీ నుంచి మూడు రోజుల పాటు అనంతపురం రూరల్ మండలం ఆకుతోటపల్లి వేదికగా నిర్వహిస్తున్న 'అనంత పాలధార' పోటీలను విజయవంతం చేయాలని పశుసంవర్ధక శాఖ అధికారులను జేసీ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో పశుశాఖ జేడీ డాక్టర్ జి.ప్రేమ్‌చంద్‌తో కలసి అనంత పాలధార పోస్టర్లను ఆయన విడుదల చేసి, మాట్లాడారు. రాయలసీమలోనే తొలిసారిగా ఇలాంటి కార్యక్రమ నిర్వహణకు చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. మెరుగైన పశుజాతుల పెంపకం, పాడి ఉత్పత్తి పెంపు, పాడి పోషణలో శాస్త్రీయ పద్ధతులు పాటించడం, కృత్రిమ గర్భధారణ, పశు ఆరోగ్య సంరక్షణ తదితర అంశాలపై పాడి రైతుల్లో చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశంతో పాల దిగుబడి పోటీలు, లేగ దూడల ప్రదర్శన, గర్భకోశవ్యాధి శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పోటీల్లో విజేతలను అభినందిస్తూ బహుమతులు కూడా అందజేస్తారని, ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొనేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పశుశాఖ డీడీలు రమేష్‌రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, రత్నకుమార్, గోల్డ్‌మన్ పాల్గొన్నారు.

## మరణించిన విద్యార్థికి ఆర్థిక సాయం అందించిన తోటి విద్యార్థులు



చిలుమత్తూరు, జనవరి 3 (అనంత ప్రభ) శ్రీ సత్యసాయి జిల్లా చిలుమత్తూరు మండలం బుదిలి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-2005 లో విద్యను అభ్యసించిన విద్యార్థుల్లో ఒక్కడైన శెట్టిపల్లి గ్రామానికి చెందిన సురేష్ అనే విద్యార్థి ఒక నెల కిందట అనారోగ్య కారణాలవల్ల మరణించాడు ఈ విషయం తెలుసుకున్న తోటి విద్యార్థులు సురేష్ కుటుంబానికి57,700 రూపాయలను ఆర్థిక సహాయం అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సురేష్ అనే మా మిత్రుడు విద్యలో బాగా ముందుకు రాణించేవాడని అనారోగ్య కారణాలవల్ల తను చనిపోవడం మాకు చాలా బాధాకరమైన విషయమని. ఈ సాయమే కాకుండాఆ కుటుంబానికి ముందు ముందుకు కూడా మా మిత్రులతో కలిసి ఆ కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సురేష్ తోటి విద్యార్థులు మిత్రులు ఎన్. హరినాథ రెడ్డి, నాగరాజు, మధు, అమరీశ్ రెడ్డి, కె.రషీద్, బాబు, ముజుబూర్, ఆదినారాయణ, మబూజాన్, ఈశ్వరమ్మ,ఎన్. హరినాథ రెడ్డి నేతృత్వంలో బుదిలి పాఠశాల మిత్రులు, సహోద్యోగులు, విద్యార్థులు పాల్లున్నారు.

## వైసీపీ నాయకుడు, రంగప్పను,పరామర్శించిన సమన్వయకర్త ఈరలక్కప్ప




మడకశిర, జనవరి 3 (అనంత ప్రభ)
మడకశిర మండలం గౌడనహల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు రంగప్ప గత కొద్ది రోజుల క్రితం నుండి అనారోగ్యంతో బాధపడుతూ మడకశిర ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స తీసుకోవడం జరుగుతోంది. ఈ విషయం తెలుసుకున్న మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలకప్ప గారు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రంగప్ప,పరామర్శించడం జరిగింది. అనంతరం వైద్యులతో ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లతో మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు నరసింహమూర్తి, పట్టణ ఉపాధ్యక్షుడు గోపి,లక్ష్మీనారాయణ, చూపులేటి మాజీ డీలర్ చౌడప్ప, తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## వైస్ సర్పంచ్ రంగస్వామిని పరామర్శించిన బలిజ సంఘం నాయకులు...




మడకశిర, జనవరి 3 (అనంత ప్రభ)
మడకశిర మండల పరిధిలోని బుళ్ళ సముద్రం పంచాయితీ అయ్యవారిపల్లి గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం వైస్ సర్పంచ్ రంగస్వామి ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడ్డారు. అందులో భాగంగానే సమాచారం తెలుసుకున్న బలిజ సంఘం నాయకులు శనివారం అయ్యవారిపల్లి గ్రామం లో వైస్ సర్పంచ్ రంగస్వామి గృహానికి వెళ్లి రంగస్వామిని పరామర్శించి మేమందరం ఉన్నామని ధైర్యంగా ఉండలని భరోసా ఇస్తూ ఆరోగ్యం బాగా చూసుకోవాలని తెలిపిన బలిజ సంఘం నాయకులు బోజ్జప్ప, రామాకృష్ణ, గంగప్ప, తిమ్మరాజు, నరసప్ప, కాయటం వెంకటేశప్ప, కాయటం నంజుండప్ప,కాపు, రామాంజినేయులు, సుబ్బరాయప్ప,పూలతోట సోమ శేఖర్, పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగి శ్రీనివాసులు, నారాయణప్ప, భార్గవ్, విజయ్ కుమార్, వెంకీ, తదితరులతో కలిసి బలిజ కులస్తుల నాయకులు కలవడం జరిగింది.

